జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

- కలెక్టర్ పమేలా సత్పతి
- ఉల్లాసంగా, ఉత్సాహంగా 5కే రన్

కొత్తపల్లి, మార్చి 10 : వ్యాయామంతో మానసికోల్లాసంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, దీనిపై అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వ్యాయామాన్ని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మానేరు డ్యాంపై 5కే రన్, వాకింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై 5కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే ప్రతి రోజూ శారీరక వ్యాయామాన్ని చేయాలని సూచించారు. ఫిట్‌నెస్‌పై కరీంనగర్ ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించేందుకు కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్టు అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం కలెక్టర్ రన్‌లో పాల్గొని, మూడు కిలోమీటర్లు రన్నింగ్ చేశారు. మార్కెటింగ్ శాఖ అధికారి పద్మావతి, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేశ్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత, వన్ టౌన్ సీఐ సరిలాల్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు విమల, హేమభట్, స్వప్న, గాయత్రి, గీతిక, కావ్య, ఉషా ఖండాల్, రవీందర్, శివ, రోహిత్, సంతోష్, శేఖర్, కిరణ్, అజయ్ ఖండాల్, అఖిల్, పరశురాం, గులాబ్ సింగ్ హాన్, శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

వెలమల సంక్షేమానికి కృషి

- సంఘం సర్వసభ్య సమావేశంలో నాయకులు

మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న పద్మనాయక వెలమ సంఘం నాయకులు

కార్పొరేషన్/ కమాన్‌చౌరస్తా, మార్చి 10: వెలమల సంక్షేమానికి తమ సంఘం ఎల్లవేళలా కృషి చేస్తున్నదని పద్మనాయక వెలమ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక పద్మనాయక కల్యాణ మంటపంలో సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జగిత్యాల, పెద్దపల్లి, కోరుట్ల ఎమ్మెల్యేలు ఎం సంజయ్‌కుమార్, సీహెచ్ విజయరమణా రావు, సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నర్సింగరావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావును ఘనంగా సన్మానించారు. అలాగే పద్మనాయక ఏసీ హాల్‌కు రూ.60 లక్షలు విరాళం అందించిన యాచమనేని కిరణ్‌రావు, బీ వెంకటేశ్వర్‌రావు, చిట్టినేని వెంకటేశ్వరరావును సత్కరించారు. సంఘ అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్‌రావు, ఉపాధ్యక్షుడు గండ్ర సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి చీటీ ప్రకాశ్, నాయకులు నిమ్మనేని భీమ్‌రావు, బోయినపల్లి భూపతిరావు, అనిల్‌రావు, సంపత్‌రావు, మాధవరావు, రఘురామ్, రాజగోపాల్, వేణుగోపాల్‌రావు, సుధాకర్, అశోక్, గీత, మంజుల పాల్గొన్నారు.

నేడు 'ఏ ప్రోగ్రెసివ్ రెండరింగ్' పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, మార్చి 10 : ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ 'సిటీ లైఫ్' పేరుతో రాసిన 120 కవితలను ఇంగ్లిష్‌లోకి స్వయంగా అనువాదం చేసి 'ఏ ప్రోగ్రెసివ్ రెండరింగ్' పేరుతో ప్రచురించిన పుస్తకావిష్కరణను 11న శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు హుజూరాబాద్ పట్టణం సిద్ధార్థనగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొత్తకొండ మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతారని, జిల్లా కళాకారుల, సాంస్కృతిక సంస్థల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్ శర్మ, వారాల ఆనంద్, డీఈవో జనార్దన్ రావు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.

గులాబీ జెండాకు గెలుపోటములు కొత్త కాదు

- కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి
- ఎంపీ ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మొలంగూర్ శివారులోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

శంకరపట్నం, మార్చి 10: గులాబీ జెండాకు గెలుపోటములు కొత్త కాదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. ఈ నెల 12న కదనభేరి 'చలో కరీంనగర్' సభ సన్నాహక సమావేశంలో భాగంగా మొలంగూర్ శివారులోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రసమయి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యకర్తలు నిన్నటి ఓటమికి కుంగిపోక రేపటి విజయానికి రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీ వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ప్రజా యాత్రలతో, రాముడి పేరుతో కాలం గడుపుడు తప్పితే, నియోజకవర్గానికి నయా పైసా పని చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టాక నీళ్లు లేక పచ్చని పొలాల్లో పశువులు మేసే మార్పు వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టాక మానకొండూర్ నియోజకవర్గంలో రూ.13 కోట్ల అభివృద్ధి పనుల నిధులను రద్దు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషించారని కొనియాడారు. సీఎం రేవంత్‌రెడ్డి భాష సరికాదన్నారు. గ్రామాల్లో రైతుల్లో అంతర్మథనం మొదలైందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు పడవని స్పష్టం చేశారు. కదనభేరి బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, శంకరపట్నం మండలం నుంచి మూడు వేల మందిని తరలించి, సూపర్ సక్సెస్ చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు గాండ్ల తిరుపతి, మొయిన్, మెట్‌పల్లి, గద్దపాక సింగిల్ విండోల చైర్మన్లు పొద్దుటూరి సంజీవరెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె సంజీవరెడ్డి, విండో వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నేరువరాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

గన్నేరువరం, మార్చి10: కన్నీళ్లు తప్ప కాలువల్లో నీళ్లు చూడని గన్నేరువరం మండలాన్ని కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. ఆదివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి హాజరై మాట్లాడారు. కరీంనగర్‌లో 12న జరిగే కదనభేరి సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాఫ్స్ కాబ్ చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు సుధాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రభాకర్, తిరుపతి రెడ్డి, గ్రామాధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా విజయసారథి జయంతి

కమాన్‌చౌరస్తా, మార్చి 10 : యజ్ఞవరాహ క్షేత్రంలో సర్వవైదిక సంస్థానం స్థాపకుడు, పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి 88వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా, విజయసారథి 7వ రాష్ట్రీయ సంస్కృత పురస్కారాన్ని తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గుల్లపల్లి శ్రీరామ కృష్ణమూర్తి దంపతులకు సర్వవైదిక సంస్థానం మేనేజింగ్ ట్రస్టీ, విజయసారథి కుమారుడు శ్రీభాష్యం వరప్రసాదశర్మ దంపతులు, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ, సంస్కృతాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఆ భాషలో అందరికీ సులువుగా అర్థమయ్యే రచనలు చేయవచ్చని విజయసారథి నిరూపించారని పేర్కొన్నారు. వివిధ ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు వెలువరించిన ఆయన ఓ సాహిత్య నిధి అని కొనియాడారు. ఈ సందర్భంగా వీసీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, తిరుపతి యూనివర్సిటీలో విజయసారథి సాహిత్యంపై ఒక సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ నాగరాజు, ఆచార్య కంభంపాటి సాంబశివమూర్తి, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, గన్నమరాజు గిరిజా మనోహరబాబు, డాక్టర్ ఎస్ తనూజ్ విష్ణువర్ధన్, కేఎస్ అనంతాచార్య, సుదర్శనం వేణుశ్రీ, డాక్టర్ నలిమెల భాస్కర్, వారాల ఆనంద్, సంకేపల్లి నాగేంద్ర శర్మ, దాస్యం సేనాధిపతి, గిరిజామనోహర్ బాబు, శేషం వేణుగోపాలశర్మ, ఆచార్య కే నీల కంఠం తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ కృష్ణమూర్తికి రాష్ట్రీయ సంస్కృత పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

మానకొండూర్ రూరల్, మార్చి 10: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ సూచించారు. అన్నారం, రంగపేట గ్రామాల్లో వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రమశిక్షణతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అడ్వకేట్ జనగామ నర్సింగ్, వివిధ చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీశ్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెన్నమల్ల చైతన్య, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్, నాయకులు కెమసారం తిరుపతి, ఉపాధ్యాయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన నాయకులు

గన్నేరువరం, మార్చి10: ఎస్ఐగా నరేశ్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టగా, ఆదివారం ఎంపీటీసీల పోరం మండలాధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు న్యాత సుధాకర్, చింతల రవి, తాడూరి వెంకటరమణారెడ్డి, నేలపట్ల శంకర్ గౌడ్, బామండ్ల తిరుపతి, గంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చదరంగ పోటీలకు విశేష స్పందన

కొత్తపల్లి, మార్చి 10: మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జీనియస్ చెస్ అకాడమీ, తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలను ఫ్రైమ్ కిడ్నీ, కైండ్లీ కేర్ సెంటర్ వైద్యురాలు కొత్త చాందినీ కృష్ణచైతన్య ప్రారంభించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, డాక్టర్ కృష్ణ చైతన్య, అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్, భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు శివజ్యోతీ నాగరాజు, వైద్యురాలు అనిత, తెలంగాణ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ కార్యదర్శులు సృజన్, సతీశ్ బాబు, చెస్ ఆర్బిటర్ తరుణ్, అరుణ్, రేవిక్ వర్ధన్, నితిన్ అభిరాం పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: మంత్రి పొన్నం

తెలంగాణచౌక్, మార్చి10: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రెస్ భవనంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తుందని పేర్కొన్నారు. పద్మశాలీ సంఘాలకు తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం పద్మశాలీ సంఘం నాయకులు మంత్రిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు భాస్కర్, కోటేశ్వర్, లావణ్య, మల్లేశం, కార్పొరేటర్ జయశ్రీ పాల్గొన్నారు.

'కదనభేరి సభకు భారీగా తరలిరావాలి'

కలెక్టరేట్, మార్చి 10: ఈ నెల 12న నగరంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కదనభేరి సభకు నగరంలోని ముస్లింలు అధిక సంఖ్యలో తరలిరావాలని ముస్లిం జేఏసీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ అబ్దుల్ బారి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని కార్ఖానాగడ్డలో ఓ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం సంఘాలతో నిర్వహించిన కదనభేరి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం సంఘాల ప్రతినిధులు రజాక్, అస్మత్ బాయ్, మహ్మద్ రఫీయొద్దీన్, అక్రముల్లాఖాన్, ఇంజమాముల్ హక్, నాయకులు పాల్గొన్నారు.

సైదాపూర్/ చిగురుమామిడి, మార్చి10: ఈ నెల 12న కరీంనగర్‌లో జరిగే కదనభేరి సభకు మండలం నుంచి భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ సైదాపూర్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా సభకు హాజరై విజయవంతం చేయాలని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య కోరారు.

మంత్రిని కలిసిన ఆర్టీసీ యూనియన్ నాయకులు

తెలంగాణచౌక్, మార్చి 10: ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించిన సందర్భంగా టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వైస్ చైర్మన్ జక్కుల మల్లేశం గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం నగరంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అలాగే టీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుచిత, డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, పర్సనల్ మేనేజర్ చంద్రయ్య మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. పీఆర్సీ ప్రకటించినందుకు ధన్యావాదాలు తెలిపారు. ఇక్కడ డీఎంలు మల్లయ్య, మల్లేశం, ఏటీఎం రజనీ కృష్ణ, పీఆర్వో మల్లారావు ఉన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

హుజూరాబాద్‌టౌన్: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బల్దియా చైర్‌పర్సన్ రాధిక, నాయకులు

తెలంగాణచౌక్, / హుజూరాబాద్ టౌన్, మార్చి 10: నగరంలోని బీసీ సంఘ కార్యాలయంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సంధ్య, రాజు, తిరుపతి పాల్గొన్నారు. హుజూరాబాద్‌లోని జ్యోతీరావు పూలే చౌరస్తా వద్ద జ్యోతీరావు పూలే జయంత్యుత్సవ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జ్యోతీరావు పూలే జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ బుర్ర కుమార్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు మహ్మద్ ఖలీద్ హుస్సేన్, అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు వేల్పుల రత్నం, నాయకులు పాల్గొన్నారు. అలాగే సంధ్యల వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సావిత్రీబాయి పూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆల్ పెన్షన్స్ రిటైర్డ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ హాజరుకాగా, మానవ హక్కుల కమిటీ హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు పూలుగు లతారెడ్డి, ప్రజా సంఘాల నియోజకవర్గ ఇన్‌చార్జి మాడుగుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

తెలంగాణచౌక్, మార్చి10: నగరంలోని భట్రాజు కులసంఘ భవనంలో కరీంనగర్ భట్రాజు మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వరూపారాణి, ప్రధాన కార్యదర్శి మంజులాదేవి, కోశాధికారి రమాదేవి, రాష్ట్ర మహిళా నాయకురాలు పద్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రేకొండలో ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చిగురుమామిడి, మార్చి 10: రేకొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థులు (1996- 97 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్) ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. విద్య నేర్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తిరుపతిరెడ్డి, రాములు, అనిల్, తిరుపతి, సదానందం, పంకెర్ల శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, పీ శ్రీనివాస్, చంద్రమౌళి, రాజు, తిరుపతి, సదానందం, తిరుమల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కురుమ సంఘం నూతన కార్యవర్గం

కార్పొరేషన్, మార్చి 10: కరీంనగర్‌లోని రాంనగర్‌లో బీరప్ప కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బీర్ల అశోక్, శ్రీనివాస్, అధ్యక్షుడిగా అవురగొండ రవి, ఉపాధ్యక్షుడిగా బీర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా మ్యాకల నర్సయ్య, కోశాధికారులుగా పెద్ది మొండయ్య, మ్యాకల నరేశ్, ముఖ్య సలహాదారుగా బీర్ల గంగరాజు, కార్యవర్గ సభ్యులుగా బీర్ల బీరయ్య, మహేందర్, మొగుళ్ల రమేశ్, దయ్యాల శ్రీనివాస్, బీర్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బీర్ల రవి ఎన్నికయ్యారు.

ఖాదీ వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, మార్చి 10: హోలీ పండుగ సందర్భంగా కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈ నెల 30 వరకు ఖాదీ వస్త్రాలు 40శాతం ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ బీ భిక్షపతి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేసి నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు.

మైనార్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, మార్చి 10: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో ఆల్ మైనారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీం డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ముకరంపురలో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా అడ్‌హక్ కమిటీ ప్రకటించారు. కార్యక్రమంలో మైనారిటీ ఉద్యోగులు రసూల్, ఇమ్మాన్యుయేల్, విజయభాస్కర్, సర్దార్ భూపేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్లకు 200/-
50/- అదనపు లైన్
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కదనభేరి సభను విజయవంతం చేయండి

వినోద్‌కుమార్‌ను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ, చింతకుంట గ్రామస్తులు

కొత్తపల్లి, మార్చి 10 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహించనున్న కరీంనగర్ కదనభేరి సభను జయప్రదం చేయాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. వేములవాడ నుంచి కరీంనగర్ వస్తున్న ఆయన మార్గమధ్యంలో చింతకుంట గ్రామం శాంతినగర్‌లో ఆగి నాయకులు, ప్రజలను ఆత్మీయంగా పలుకరించారు. సభకు పెద్ద సంఖ్యలో రైతులు, యువకులు, మహిళలు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో కొత్తపెల్లి ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, యువజన విభాగం అధ్యక్షుడు గుర్రాల జయప్రకాశ్‌రెడ్డి, జీకే యూత్ అధ్యక్షుడు వల్లాల రాజు, కమాన్‌పూర్ మాజీ సర్పంచ్ అనిల్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు సతీశ్ పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

గంగాధర, మార్చి 10: స్థానిక వివేకానంద పాఠశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పర్రెం లక్ష్మారెడ్డి మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుడి అనంతరెడ్డి, హెచ్ఎంలు నర్సింగారావు, ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు స్తంభం ఎక్కే పరీక్ష

ముకరంపుర, మార్చి 10: జూనియర్ లైన్ మెన్ల నియామక ప్రక్రియలో భాగంగా సోమవారం ఆరో విడుత అభ్యర్థులకు స్తంభం ఎక్కే పరీక్ష, సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యాలయ ఆవరణలో ఉదయం 9గంటల నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు.

పారమిత విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, మార్చి 10 : స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్‌లో పలువురు క్రీడాకారులు ప్రతిభ చాటారు. పారమిత ఎక్స్‌ప్లోరికా, పారమిత రెసిడెన్షియల్ పద్మనగర్‌కు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు పారమిత రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ రితేష్ మోహతా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరాటే ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన నియామకం

హుజూరాబాద్ టౌన్, మార్చి10: బీసీ రాజకీయ పోరాట సమితి హుజూరాబాద్ మ